# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట


## రైతులకు నష్టం జరగకుండా
# మంచి నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి చేయాలి

**గద్వాల ప్రతినిధి మే 30 ప్రభాతవార్త:** రైతులకు నష్టం జరగకుండా మంచి నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ విత్తన ఉత్పత్తిదారులకు ఆదేశించారు. గురువారం ఐడిఓసి కాన్ఫరెన్సు హాల్ నందు విత్తన ఉత్పత్తి దారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా విత్తన ఉత్పత్తిదారులు రైతులకు మేలు జరిగేలా మంచి విత్తనాలు అందజేయాలన్నారు. జిల్లాలో పంటలకు అవసరమైన అనుకూల వాతావరణం ఉన్నందున రైతులకు అవగాహన కల్పించి మంచి రకం విత్తనాలు అందజేయాలన్నారు. నాసిరకం విత్తనాలు ఇవ్వరాదన్నారు. పంపిణీ అనంతరం రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఏఎస్ఓపి ఉల్లంగిస్తే చట్టపరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకటలక్ష్మి, విత్తన ఉత్పత్తి దారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

## అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో
# ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించండి...

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 30 ప్రభాతవార్త:** అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌ని పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా చేయాలని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఒక సారి వాడి పడేసే ప్లాస్టిక్ కవర్ల వల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లోని జంతువులకు హాని జరుగుతుందని, అటవీ ప్రాంతం మొత్తం ప్లాస్టిక్ రహితంగా మార్చాలని కోరారు. నాగర్‌కర్నూల్ నుంచి శ్రీశైలం రహదారి నల్లమల్ల అటవీ గుండ ఉన్నందున ప్రయాణికులు ప్లాస్టిక్ వస్తువులను వాడవద్దని, ప్రత్యామ్నాయం వైపు ఆలోచించాలన్నారు. ప్లాస్టిక్ వాటర్ బాటిల్ స్థానంలో ప్లాస్టికేతర వస్తువులను, స్టీల్ వాటర్ బాటిల్స్ కానీ సీసాతో కూడిన వాటర్ బాటిల్స్ కానీ వాడాలని, క్యారీ బ్యాగులను కానీ వాడాలని సూచించారు. అధికారులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రయాణీకులు ప్లాస్టిక్ కవర్లు తీసుకపోకుండా జాగ్రత్త వహించాలన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని గ్రామాల తరలింపు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, అటవీ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎండోమెంట్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## మారమ్మతు పనులు పాఠశాలల
# పునఃప్రారంభంలోపు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్..**



పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మే 30 ప్రభాతవార్త :** అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా ప్రభుత్వ బడుల్లో చేపట్టిన మారమ్మత్తు పనులు పాఠశాలల పునఃప్రాంభంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం పెబ్బేరు మండల పరిధిలో గుమ్మడం, యాపట్ల, చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు, చిన్న మారురు, వెల్టూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్ని వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి తావివ్వకుడదని తెలిపారు. తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు సహా అన్ని పక్కాగా ఉండేలా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యాపర్ల గ్రామంలో రైతులతో మాట్లాడిన కలెక్టర్ ఎరువులు, విత్తనాల విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా - మిగతా3లో..

## ఎరువులు, విత్తనాల కృతిమ కోరత
# సృష్టించే డీలర్లపై కఠిన చర్యలు..

**జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**



అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టర్ సంతోష్.

**గద్వాల ప్రతినిధి మే 30 ప్రభాతవార్త :** ఎరువులు, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించే డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దుకాణంలో డీలర్లు తప్పని సరిగా స్టాక్ బోర్డు, అమ్మకాల వివరాలు విధిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాక్ బోర్డ్ లో సూచించిన వివరాలకు అనుగుణంగా దుకాణంలో స్టాకు ఉందో, లేదో తనిఖీ చేయాలన్నారు. విత్తన డీలర్లు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు అమ్మరాదని, నకిలీ విత్తనాలు అమ్మే వారి పై నిఘా ఉంచాలని, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సూచించారు. నిబంధనలను పాటించని డీలర్ల పై తక్షణ చర్యలు తీసుకున్నప్పుడే మిగతా డీలర్లు సక్రమంగా రైతులకు విత్తనాలు, ఎరువులు విక్రయిస్తారన్నారు. జూన్ 15 వరకు ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు రోజుకు నాలుగైదు దుకాణాలు తనిఖీ చేస్తూ రైతులకు సక్రమంగా విత్తనాలు అందేలా చూడాలన్నారు. ఏమైన విత్తనాలు, ఎరువుల కోరత ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే అవసరం మేరకు స్టాకు తెప్పింది, రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్ , మండలాల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'నకిలీ'పై ఉక్కుపాదం..!

నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపేందుకు సర్కారు సిద్ధమైంది. పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహించి నకిలీగాళ్ల ఆటకట్టేందుకు చర్యలు తీసుకోనున్నారు. నిరంతనం తనిఖీలు చేస్తూ నజర్ పెడుతున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీల ఆదేశాల మేరకు ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసింది. ప్రతి జిల్లాకు ఒక జిల్లా బృందంతోపాటు, ప్రతి మండలానికి ఒక ఎస్సై, ఏవోతో కలిపి మండలాల బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నకిలీవిత్తన ముఠాల భరతంపట్టేందుకు సిద్ధమయ్యారు.

*- మహబూబ్‌నగర్ బ్యూరో, మే 30, ప్రభాతవార్త*



జడ్చర్ల మండలం గోప్లాపూర్‌లో పట్టుబడ్డ విత్తనాలు ప్రదర్శిస్తున్న డీఎస్పీ రాములు, డీఏవో వెంకటేశ్ (ఫైల్)

- **కట్టుదిట్టమైన నిరంతర నిఘా వ్యవస్థ ఏర్పాటు**
- **పోలీస్,వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయం**
- **ప్రత్యేక బృందాలను సిద్ధం చేసిన సర్కారు..**
- **ఒక జిల్లా టీం, 15మండలాల బృందాలు సిద్ధం**
- **ఆకస్మిక తనిఖీలతో**

### నకిలీగాళ్ల ఆటకట్టేందుకు పక్కా ప్రణాళికలు

రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నది. ఇప్పటికే వ్యవసాయశాఖ మంత్రి, సీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో టాస్క్‌ఫోర్స్ అధికారులు,జిల్లా కలెక్టర్లు, వ్యవసాయశాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వానకాలం -2024కు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై సర్కార్ చర్యలు తీసుకుంటున్నది. ఈవానకాలం సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నది. 3.20క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత జడ్చర్ల మండలంలోని గోప్లాపూర్ గ్రామంలో నకిలీ పత్తివిత్తనాలు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు ఇటీవలే పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో నకిలీ పత్తివిత్తనాలు పట్టుబడ్డాయి. గోప్లాపూర్ గ్రామంలో ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తులు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో పోలీసులు గత శుక్రవారం దాడులు నిర్వహించారు. నకిలీ పత్తివిత్తనాలను గుంటూరు నుంచి తీసుకొచ్చి అమాయక రైతులను విక్రయించేందుకు సిద్ధంగా ఉంచడంతో పక్కా - మిగతా4 లో..

**మహబూబ్‌నగర్ జిల్లాలో నకిలీ విత్తనాల పట్టుబడ్డ కేసుల వివరాలు..**

| సంవత్సరం | కేసులు | పట్టుబడ్డ విత్తనలు | విలువ(రూ.) |
|---|---|---|---|
| 2022 | 29 | 800 క్వింటాళ్లు | రూ.48లక్షలు |
| 2023 | 01 | 2.21 క్వింటాళ్లు | రూ.3.5లక్షలు |
| 2024 | 02 | 3.20క్వింటాళ్లు | రూ.3.5లక్షలు |

### నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కేసులు..



నకిలీ విత్తనాలు విక్రయించినా, నిల్వ ఉంచినా, ఇతర ప్రాంతాలకు సరఫరా చేసినా కేసులు నమోదు చేస్తాం. మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రత్యేక బృందాలతో తనిఖీ చేయిస్తాం. నకిలీ విత్తనాలు అమ్మితే కేసులు నమోదు చేస్తాం. అవసరమైతే పీడీ యాక్టులు నమోదు చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

*- హర్షవర్ధన్,ఎస్పీ,మహబూబ్‌నగర్*

### డీలర్లు లైసెన్స్ కలిగి ఉండాలి



నకిలీ విత్తనాలు అరికట్టేందుకు మేము వంద శాతం చర్యలు తీసుకుంటున్నాం. ఒక జిల్లా, 15మండలాల బృందాలు సిద్ధంగా ఉన్నాయి. ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. రైతులు లైసెన్సు ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనాలి. రైతులు తప్పనిసరి బిల్లు(రశీదు) తీసుకోవాలి. గ్రామాల్లోకి ఎవరైనా వచ్చి విత్తనాలు అమ్మితే అస్సలు కొనొద్దు. అలా ఎవరైనా చేస్తే వ్యవసాయ శాఖ అధికారులకుగానీ, పోలీసులకుగానీ సమాచారం ఇవ్వాలి.

*- వెంకటేశ్,డీఏవో, మహబూబ్‌నగర్*

# కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి..

**జిల్లా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ జి. రవినాయక్**
**ఎస్పీ హర్షవర్ధన్‌తో కలిసి పియులోని**
**స్ట్రాంగ్‌రూమ్ తనిఖీ**
**పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రం పరిశీలన**

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 30 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీలో జూన్ 4వ తేదీన నిర్వహించనున్న మహబూబ్‌నగర్ లోక్‌సభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవినాయక్, ఎస్పీ హర్షవర్ధన్‌తో కలిసి గురువారం పరిశీలించారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూంల ఏర్పాట్లు కళాశాలలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎన్నికల లెక్కింపు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసే గదులను పరిశీలించి, పార్కింగ్ సదుపాయాలతో పాటు భద్రతాపరమైన అంశాలను పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. లెక్కింపు టేబుళ్ల కూర్పు, అధికారులు, అభ్యర్థులు, ఏజెంట్ల ప్రవేశం, ఈవిఎంల కదలికలపై సూచనలు ఇచ్చారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సిసి కెమెరాలు, లైటింగ్, బారికేడ్లు, పార్కింగ్ ఏర్పాట్లపై సూచనలు చేశారు. అకాడమీ భవనంలో ఏర్పాటు చేయనున్న మీడియా సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు చేపట్టిన చర్యలు పరిశీలించారు. జనరేటర్ సదుపాయం ఉండాలని, లెక్కింపు ప్రక్రియ, భద్రతా చర్యల గురించి ఎస్పీతో కలిసి చర్చించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, అదనపు ఎస్పీ రాములు, డిఎస్పీ రమణారావు, బిఆర్‌డిఓ నవీన్, పిఆర్ ఈఈ నరెందర్‌రెడ్డి, డిపిఆర్ఓ శ్రీనివాస్ ఉన్నారు.



ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ







ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

## నిరాడంబరంగా తెలంగాణ
# అవతరణ దినోత్సవ వేడుకలు...

**గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్..**





అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల ప్రతినిధి మే 30 ప్రభాతవార్త :** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిరాడంబరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బియం సంతోష్ అన్నారు. గురువారం ఐడిఓసి లోని సమావేశపు మందిరంలో ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిరాండబరంగా నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు లేకుండా తమ తమ కార్యాలయాల వద్ద నిర్వహించుకోవాలని తెలిపారు. జిల్లాలోని అన్ని కార్యాలయాలలో ఉదయం 8:30 గంటల వరకు పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించుకుని, జిల్లా అధికారులు అందరూ ఉదయం 9:00 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు తెలంగాణ రాష్ట్ర కోసం పోరాడిన ఉద్యమకారులను స్మరించుకోవడం, గౌరవించుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీఓ రామచందర్ లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులను సత్వరమే ఇవ్వాలి:జిల్లా కలెక్టర్

**గద్వాల ప్రతినిధి మే 30 ప్రభాతవార్త:** పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల మండలం అనంతపురం గ్రామంలో మహిళా సంఘ సభ్యులు కుడుతున్న విద్యార్థుల ఏకరూప దుస్తుల కుట్టు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏక రూప దుస్తుల తయారీ ప్రక్రియ నిబంధనల ప్రకారం ఉండాలన్నారు. విద్యార్థుల సంఖ్య, ఇప్పటివరకు తయారైన, తయారు కావాల్సిన వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్‌ల తయారీ విధానాన్ని, బట్ట నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల నుంచి తీసుకున్న కొలతల ప్రకారమే దుస్తులను కుట్టాలన్నారు. గతంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో పలు ఏజేన్సీ నిర్వాహకులు యూనిఫామ్స్ కుట్టేవారని, ప్రస్తుతం మహిళా సంఘాల సభ్యులకు కుట్టే బాధ్యతలు అప్పగించడంతో వాళ్ల ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. భవిష్యత్తులో అంగన్‌వాడి కేంద్రాల్లోని చిన్నారులకు కూడా ఏకరూప దుస్తులు కుట్టేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉందన్నారు. అన్ని వయసుల పిల్లలకు దుస్తులు కుట్టేందుకు వీలుగా భవిష్యత్తులో అవసరమైన మహిళా సంఘ సభ్యులకు కుట్టుపనికి సంబంధించిన శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 52 స్టిచ్చింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి 725 మంది స్వయం సహాయక సంఘాల టైలర్‌లు వస్త్రాలను నిర్విరామంగా కుడుతున్నారని, 27823 మంది బాలికలు 26073 మంది బాలురు మొత్తం 53896 మంది గ్రామీణ విద్యార్థులకు వస్త్రాలను సిద్ధం చేస్తున్నాట్లు చెప్పారు. ఈ దుస్తులను జూన్ 5వ తేది నాటికి సిద్ధం చేయాలని సూచించారు.

ఇప్పటికే 40 శాతం ఏకరూప దుస్తులు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నర్సింగరావు, ఏపీడీ నరసింహులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థుల ఏకరూప దుస్తుల కుట్టు ప్రక్రియను పరిశీలించి,మహిళ సంఘం దుస్తుల నిర్వహకులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దినోత్సవ

# వేడుకలను ఘనంగా జరుపుకొందాం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.మధుసూధన్‌రెడ్డి**



**దేవరకద్ర,మే 30 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొందామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మదుసూధన్‌రెడ్డి కోరారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దినోత్సవం సందర్భంగా ఆరోజు జిల్లా,అన్ని మండల,గ్రామ కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ తరపున జాతీయజెండా ఆవిష్కరించి ఘనంగా వేడుకలను జరుపుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా,మండల,గ్రామా పార్టీ నాయకులు,కార్యకర్తలు,అనుబంద సంఘాల నాయకులు,బిసి,ఎస్సీ,మైనార్టీ,సేవాదళ్,యూత్‌కాంగ్రెస్,ఎన్ఎస్‌యూఐ,మహిళా కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు అదజకసంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి కోరారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలి

**జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్**

**ఖిల్లా ఘణపురం మే 30 ప్రభాతవార్త :** రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులను అందుబాటులో ఉంచాలని విత్తనాలు ఎరువులు షాప్ యజమానులకు జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను ఆయన మండల వ్యవసాయ అధికారి మల్లయ్య తో కలసి తనిఖీ చేశారు దుకాణాలలో విత్తనాలను ఎరువులను స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు మండలంలోని



రైతులకు ఈ సీజన్ కు సంబంధించినటువంటి వరి మొక్క జొన్న పత్తి విత్తనాలు అందుబాటు లో ఉన్నాయని రైతులు ప్రభుత్వం సూచించిన దుకాణం దారుల వద్ద ఎరువులను విత్తనాలను కొనుగోలు చేయాలని వాటికి సంబంధించిన రసీదులు కచ్చితంగా తీసుకోవాలన్నారు మండల పరిధిలో ఎవరైనా లూజు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కొనుగోలు చేసిన విత్తనాలకు ఎరువులకు రైతులు అడగకపోయినా దుకాణాదారులు రసీదులు అందజేయాలన్నారు.

# రైతన్నలూ..నకిలీల పట్ల జరభద్రం..!!

**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి సూచన..**

**భూత్పూర్,మే30,ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పత్తి,వరి విత్తనాల కొనుగోలులో నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మండల రైతులకు గురువారం ఒక ప్రకటనలో సూచించారు. ఎక్కడైనా,ఎప్పుడైనా విత్తన విక్రయ కేంద్రాలలో నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిసిన వారు వెంటనే తమకు తెలియజేస్తే నకిలీ విత్తన విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుని సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) ప్రక టించారని,రైతుల్ని మోసం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని కేసిరెడ్డి హెచ్చరించారు.విత్తనాలు కొనుగోలు చేసే ముందు రైతులు మంచి బ్రాండ్ ఉన్న విత్తనాల్ని,ఐఎస్ఐ ముద్ర ఉన్నవే కొనాలని కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.



# వైద్యాధికారులకు డేటా ఎంట్రీ ఆపరేటర్లతో సమీక్షా సమావేశం ...

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్**

**వనపర్తి ప్రతినిధి మే 30 ప్రభాతవార్త :** జిల్లాలోని అందరు వైద్యాధికారులకు , డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో సమీక్ష కార్యక్రమం నిర్వహిస్తున్న ఆరోగ్య సేవల వివరాలను ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్స్ ప్రకారం నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ ద్వారా ఉత్పన్నమైన ఒడికె యాప్ అసెస్మెంట్ టూల్ యందు అందిస్తున్న ఆరోగ్య సేవలు , ఉన్న సదుపాయాలు,



డయాగ్నోస్టిక్స్, ఆసుపత్రిలో మౌలిక నిర్మాణం, అందుబాటులో ఉన్న పరికరాలు, మానిటరింగ్, సర్టిఫికేషన్, మానవ వనరుల జవాబుదారీతనం , నిర్వహణ, క్లినికల్ గవర్నెన్స్ ,మందుల గురించి ఒడికె యాప్ నందు అప్లోడ్ చేయాలని తెలియజేయడం జరిగింది ఈ ప్రక్రియ రెండు రోజుల్లో కంప్లీట్ చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లే శ్రీనివాసులు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మంజుల, డాక్టర్ పరిమళ, ఆఫీస్ సిబ్బంది తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# రాజముద్ర మార్పు కాదు ప్రజాభివృద్ధి ముఖ్యం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్య**

**మక్తల్,మే 30 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా వారు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు కాలేదు. 6 గ్యారంటీల పేరు మీద అధికారంలోకి వచ్చి ఇంతవరకు అమలుపరచలేదు. ప్రజల దృష్టి మరల్చడం కోసమే ఈ తతంగానే ముందలేసుకున్న రేవంత్‌రెడ్డి పాలనంతా గాలికొదిలేసి కొత్త ప్రభుత్వాలు వచ్చినప్పుడల్లా రాజముద్రలు మార్చే విధానం సరైన పద్ధతి కాదని కొండయ్య తీవ్రంగా ఖండించారు. రాజముద్ర ఏ లక్ష్యంతో ఉందో ఆ లక్ష్యం నెరవేర్చడానికి ప్రభుత్వాలు పనిచేయాలి తప్ప మొన్నటికి మొన్న టిఎస్‌గా ఉన్న దాన్ని టిజిగా మార్చారు. వీటివల్ల ప్రభుత్వా ఖజానాకు గండి తప్ప ప్రజలకు ఎలాంటి లాభం లేదని ముందు అభివృద్ధి వైపు దృష్టి సారించాలని కొండయ్య అన్నారు. కాంగ్రెస్ నిజస్వరూపం తెలంగాణ ప్రజలకు తెలిసిపోయిందని వాటినుంచి దృష్టి మరల్చడం కోసం ఇలాంటి విషయాలు ముందు వేసుకున్నాడు తప్ప రాజముద్ర మార్చే ముందు అచలపక్ష కమిటి ఏర్పాటు చేసి అందులో అందరి అభిప్రాయాలను తీసుకొని నిర్ణయించడం మంచి వైఖరి అని రాజముద్రము ముందల పెట్టుకొని రాజస్థానం అంటే ముఖ్యమంత్రి స్థానంలో ఉండే రేవంత్‌రెడ్డి ఇలా టైమ్‌పాస్ పనులు చేయడం మంచి పద్ధతి కాదని కొండయ్య అభిప్రాయపడ్డారు. 6 గ్యారంటీలు అమలుపరిచి రాజముద్ర కోసం కమిటి వేసి వ్యవహరించాలని కొండయ్య అన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**వెల్దండ,మే30 ప్రభాతవార్త:**వెల్దండ మండలంలోని కొట్ర గేటు వద్ద ఎన్ఎన్ఆర్ గార్డెన్‌లో కల్వకుర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1988-89లో 10వ తరగతిలో సీ సెక్షన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు గురువారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనాడు విద్యాబోధన చేసిన గురువులు సుభాష్, సత్యనారాయణ, యాదగిరిలను పూర్వ విద్యార్థులు శాలువాలు, పూలదండలతో సన్మానించి పాదాభివందనలు చేశారు. ఉపాధ్యాయులతో తమకున్న అనుబంధాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో నర్సింహ్మా, రౌతు రాఘవేందర్‌గౌడ్, అనిల్ కుమార్, వెంకటయ్య, శ్రీనివాస్, దేవీలాల్, హఫీజ్, శేఖర్, అహ్మెద్, హన్మంత్‌రెడ్డి, లక్ష్మణ్, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రునాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



# రైతులకు ఓటర్ నమోదు చేయించిన సింగిల్‌విండో డైరెక్టర్

**వెల్దండ,మే30 ప్రభాతవార్త:**సింగిల్‌విండోలో ఓటు నమోదు కోసం ఓటు లేని రైతులచే సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ ఓటు హక్కును కల్పించారు. ఈ సందర్భంగా మట్ట వెంకటయ్యగౌడ్ మాట్లాడుతూ కొంత మంది రైతులు ఓటు హక్కును నమోదు చేయించుకోలేదని, వారందరికి ఓటు హక్కును కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రైతులు తిరుపతిరెడ్డి, శ్రీను, పలువురు రైతులు ఉన్నారు.



# ఐక్య పోరాటాల రథసారథి సిఐటియు..

**కొత్తకోట మే 30 ప్రభాతవార్త :** కార్మికుల ఐక్య పోరాటాల రథసారథి సిఐటియు అని జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కొత్తకోట మండల కేంద్రంలో హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు కురుమన్న జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ 1970 మే 30న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తా నగరంలో ఐక్య పోరాటం అనే నినాదంతో సిఐటియు ఏర్పడిందని ఆయన చెప్పారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న రోజువారి సమస్యలకు వారి హక్కుల కొరకు నికరంగా నిలబడి పోరాటం నిర్వహిస్తుందని చెప్పారు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు హక్కులు అమలు చేయలేదని పెరిగిన ధరలకు అనుగుణంగా 26 వేల వేతనము పెంచాలని డిమాండ్‌ను పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రజా పంపిణీ వ్యవస్థను ధ్వంసం




సిఐటియు ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

చేశారని నిత్యవసర వస్తువులు తొమ్మిది రకాలు ఇవ్వకుండా కేవలం బియ్యం మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బిజెపి ప్రభుత్వంలో కార్మిక హక్కుల పై దాడి పెరిగిందని 44 కేంద్రా కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసిందని నాలుగు లేబర్ కోడుకులను తీసుకొచ్చిందని ఆయన ఆరోపించారు. అసంఘటిత రంగంలో పనిచేసే భవన నిర్మాణ కార్మికులు ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ హమా లీలతో పాటు బీడీ చేనేత పవర్ లూమ్ కార్మికుల సంక్షేమం కోసం ఉన్న అనేక స్కీములు బీమా పథకాలు రద్దుచేసిందని వివరించారు. అంగన్వాడీ మధ్యాహ్నం భోజనం ఉపాధి హామీ నేషనల్ హెల్త్ మిషన్ సర్వశిక్ష అభియాన్ రంగాలకు కేంద్ర బడ్జెట్ లో కోతలు విధించింది ఫలితంగా రాష్ట్రంలోని అంగన్వాడీ ఆశలు ఏఎన్ఎంలు మధ్యాహ్న భోజన కార్మికులు ఎన్‌హెచ్ఎం ఫీల్డ్ అసిస్టెంట్లు ఐకెసి వివో ఏ తదితరులు కార్మికులుగా గుర్తించడం లేదు వేతనాలు పెంచలేదు ఆర్టీసీ మనుగడకే ప్రమాదకరమైన మోటర్ వాహన చట్టానికి సవరణ చట్టం చేసింది ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బలి నిక్సన్, నెల్లూరి కురుమన్న , కే వెంకటయ్య, మల్లేష్, రమేష్, గూడు సాబ్, రాములు , ఎల్లన్న, మహేష్, తిరుపతన్న, విజయ్, ఆంజనేయులు, వెంకటన్న, తిమ్మాన్న , కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# తూ తూ మంత్రంగా సాగుతున్న అవగాహన సదస్సులు

**రైతు సదస్సులపై మాకు ఏమి తెలియదు అంటున్నారైతులు**

**మల్దకల్ మే 30 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని ఆయా గ్రామాలలో రైతు అవగాహన సదస్సులు తూతూ మంత్రంగా కొనసాగుతున్నాయి. ప్రతి రోజు ఏఈఓ క్లస్టర్ పరిధిలోని కొన్ని గ్రామాలను ఎంపిక చేసి ప్రతిరోజు గ్రామసభల ద్వారా రైతులకు అవగాహన కల్పించి చైతన్యం పరిచాల్సిన అధికారులు మొక్కుబడిగా గ్రామాలు పర్యటించి గ్రామసభలు అయిందని ఫోటోలు దిగి మామ అనిపించుకుంటున్నారు. మీడియా మిత్రులకు కూడా సమాచారం ఇవ్వకుండా మీడియా మిత్రులు అధికారులకు ఫోన్ చేసి ఫోటోలు న్యూస్ పంపండని వేడుకుంటున్నప్పటికీ వారు స్పందించకపోవడంతో గ్రామసభలు రైతులు ప్రజలు కూడా అవగాహన కరువైంది. మండలంలోని అన్ని గ్రామాలలో స్థానికంగా ఎంపిటిసిలకు, మాజీ ప్రజా ప్రతినిధులకు సమాచారం కూడా ఇవ్వడం లేదు. మండలంలో ఎన్ని క్లస్టర్లు ఉన్నాయి. ఎంత మంది ఏఈఓలు ఉన్నారు. వారు పని చేస్తున్నారా లేదా అని కూడా ఎవరికి తెలియడం లేదు. ఇప్పటివరకు గ్రామాలు జరిగిన రైతు అవగాహన సదస్సులు పై ఏఈఓలు సమాచారం కూడా ఇవ్వలేదని పలువురు రైతులు మాజీ ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. వానాకాలంలో చేపట్టాల్సిన రైతు సూచనలు, సలహాలు, ఏ పంటలు వేయాలని రైతులకు సూచనలు సలహాలు కరువయ్యాయి. వేసవికాలంలో భూసార పరీక్షలు చేసి పంటలు ఏమాత్రం అవగాహన కల్పించలేదు. ఆ గ్రామాలలో రైతు వేదికలు వద్ద ఏఈఓ లు సమయపాలన పాటించడం లేదని వాళ్ల ఇష్టానుసారంగా విధులకు హజరవుతున్నారని ఆ గ్రామాల రైతులు ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో ఐదారు మంది రైతులు, వ్యవసాయ కూలీలను నిలబెట్టుకోని ఫోటోలు దిగి పై అధికారులకు వాట్సప్‌లో గ్రామసభలు జరిగాయని పంపిస్తున్నారు. గతంలో మార్కెటింగ్ పశు సంవర్ధక ఉద్యానవన విద్యుత్తు నీటిపారుదల శాఖ అధికారులు కూడా పాల్గొనేవారు. ప్రస్తుతం కేవలం వ్యవసాయ శాఖ అధికారులు మాత్రమే గ్రామాల్లో పాల్గొని గ్రామసభలు నిర్వహిస్తున్నారు.

# అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలి

**అమరచింత మే 30 ప్రభాతవార్త :** అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి , ఆర్ ఎన్ రమేష్ డిమాండ్ చేశారు. గురువారం అమరచింత మండల కేంద్రంలోని సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సంర్భంగా , ఆయన మాట్లాడుతూ, కార్మికుల హక్కుల సాధన కోసం సిఐటియు 1970 మే 30న పశ్చిమబెంగాల్ కలకత్తా నగరంలో ఐక్య పోరాటం నినాదంతో సిఐటియు ఏర్పడిందని ఆయన తెలిపారు. కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అనేక కార్మిక రంగాలకు కోత విధించాలని ఆయన అన్నారు. కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ చట్టాలు కార్మికులకు నష్టం జరిగే విధంగా ఉన్నాయని తక్షణమే




సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అమరచింతలో జెండా ఆవిష్కరణ

కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ, ట్రాన్స్పోర్టో హమాలి, బీడీ, చేనేత పవర్ లూమ్ కార్మికుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ఉన్న కేంద్ర ప్రభుత్వం వాటిని పూర్తిగా రద్దు చేసి కార్మికులకు కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీకోర్టు తీర్పు ప్రకారం అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం అమలు చేయాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చన్న, మహంకాళి ప్రభాకర్, హరికృష్ణ, ప్రేమ్‌కుమార్, కాకి శ్రీను, సునీల్, గొల్ల శ్రీను, రాజశేఖర్, చిన్న రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలి..

**బీడీ యజమానులు మొండి వైఖరి విడాలి.. ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి , సూర్యం**

**అమరచింత మే 30 ప్రభాతవార్త :** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బీడీ ఫ్యాక్టరీ యజమానులు బీడీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి, సూర్యం డిమాండ్ చేశారు.గురువారం అమరచింత మండల కేంద్రంలోని అమృత బీడీ ఫ్యాక్టరీ ముందు కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ , బీడీకూలి వేతన పెంపు గడువు ముగించి రెండు నెలలు గడుస్తున్నా చర్యలు పేరిట బీడీ యజమానులు కాలం వేలదీస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న బీడీ కార్మికులకు బీడీ యజమానులు కూలి రేట్లు పెంచిన పాలమూరులోని బీడీ యజమానులు మాత్రం బీడీ కార్మికుల పట్ల ఏం మాత్రం చిత్తశుద్ధి లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



అమరచింతలో బీడీ ఫ్యాక్టరీ ముందు కార్మికులతో మాట్లాడుతున్న ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి, సూర్యం

అలాగే బీడీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ యజమాని వాట కట్టాలని చట్టం ఉన్న బీడీ యజమానులను కోరారు . బీడీ కార్మికుల హక్కుల సాధన కోసం బీడీ ఫ్యాక్టరీ యజమానులకు వ్యతిరేకంగా బీడీ కార్మికులు ఐక్యంగా బీడీ కూలి రేట్ల పెంపుకై ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన కార్మికులను కోరారు. ఈ కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో సామేలు, సిరాజు, వెంకట్, రెడ్డి, అలివేలమ్మ, నీలమ్మ, రామకృష్ణ, రాజమౌళి, అనసుయమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజముద్రలో కాకతీయ కళాతోరణం, చార్మినార్‌లను తొలగించొద్దు..



**అమరచింత మే 30 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారుడు, సయ్యద్ కలామ్ పాష తెలంగాణ ప్రభుత్వ రాజముద్ర నుంచి కాకతీయుల కళాతోరణం, చార్మినార్లను తీసివేయాలనే ప్రభుత్వ నిర్ణయం సరికాదు అని రెండు చిహ్నాలను అందులో ఉంచాలని తెలంగాణ ఉద్యమకారుడు,సయ్యద్ కలామ్ పాష డిమాండ్ చేశారు. గొప్ప చరిత్ర ఉన్న చిహ్నం కళాతోరణం అని, ఒకప్పుడు వరంగల్ ప్రాంతాన్ని పాలించిన కాకతీయులు ఈ ప్రాంతం సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటును అందించారనీ, ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన కాకతీయులకు గుర్తింపుగా కళాతోరణం నిలిచిందని, కాకతీయులు పాలన వైభవాన్ని చాటిచెప్పే చిహ్నం అన్నారు. అంతేకాక సుమారు 200 ఏండ్లు పాలించిన కాకతీయులు నిర్మించిన గొలుసుకట్టు చెరువులు, చారిత్రక కట్టడాలు, దేవాలయల ఘన చరిత్ర, పాలన వైభవం అంతా కళాతోరణంలో పూసగుచ్చినట్టుగా ఉన్నదని పేర్కొన్నారు. ఓరుగల్లు చారిత్రక ప్రాధాన్యాన్ని కళాతోరణం చిహ్నంగా నిలిచిందని అన్నారు. కళాతోరణం తొలగింపుతో ఓరుగల్లుకు ఉన్న చారిత్రక గుర్తింపు మాయం కావడంతోపాటు ప్రాధాన్యం తగ్గుతుందని, అలానే హైదరాబాద్ అంటేనే చార్మినార్ అని గర్తుకొస్తుందని , గతంలో చార్మినార్ కు 400 ఏండ్లు నిండిన సందర్భంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సవాలు చేసిందని మని ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం లోగో నుండి తీసివేయటం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్‌లను రాజముద్ర నుంచి తొలగించే ప్రభుత్వ నిర్ణయాలు ఉపసంహరించుకోవాలని కోరారు. ఒకవేళ ప్రభుత్వం అమరవీరుల స్థూపం, బతకమ్మ పెట్టాలనుకుంటే ఉన్నా వాటిని తీయకుండా పెట్టవచ్చని ఎవరికి అభ్యంతరం ఉండదన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పుడూ ప్రజల ఆమోదయోగ్యంగా ఉండాలె తప్ప ప్రజా వ్యతిరేకంగా ఉండకూడదు అన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి..!!

**-దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ పిలుపు..**



**భూత్పూర్,మే 30,ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను జూన్ రెండో తేదిన జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని దేవరకద్ర ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షుడు జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) గురువారం ఒక ప్రకటనలో కోరారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి జూన్ రెండు నాటికి పదేళ్లు పూర్తికావస్తున్న నేపథ్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,దశాబ్ది ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా అత్యంత వేడుకగా నిర్వహించాల ఎమ్మెల్యే జీఎంఆర్ సూచించారు..జూన్ రెండో తేదిన జిల్లా,మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాలలో జాతీయ జెండానెగురవేసి సంబురాలు నిర్వహించాలని కోరారు.ఈ దశాబ్ది ఉత్సవాలలో జిల్లా,మండల కాంగ్రెస్ ముఖ్యనాయకులు,పార్టీ మండల అధ్యక్షులు,ముఖ్యనాయకులు,బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,సేవాదళ్,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్‌యుఐ,మహిళా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఎమ్మెల్యే జీఎంఆర్ పిలుపునిచ్చారు.

## శుభకార్యానికి హాజరైన ప్రశాంత్‌రెడ్డి



**దేవరకద్ర,మే 30 ప్రభాతవార్త:** ఇప్పలపల్లిలో గురువారం జరిగిన బూత్ అధ్యక్షుడు శేఖర్ కుమారుడి డోలారోహణ కార్యక్రమానికి బీజేపి దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారిని ఆయన ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు చెన్నారెడ్డి,బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి..!!



**భూత్పూర్,మే 30,ప్రభాతవార్త :** గురువారం భూత్పూర్ మండలంలోని మద్దిగట్ల,కరివెన గ్రామాలలో జరిగిన పలు శుభకార్యాలలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. మద్దిగట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సలీం కూతురు రష్మి వివాహానికి కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వదించారు. మండలంలోని కరివెన గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త శ్రీనాథ్ కుమారుడి డోలారోహణ కార్యక్రమానికి కేసిరెడ్డి హాజరై చిన్నారి బాలుడిని కేఎస్ఆర్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దెంది లక్ష్మికాంత్‌రెడ్డి, తమన్నగౌడ్‌తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అమెరికాలో దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్‌కు ఘనస్వాగతం



**దేవరకద్ర,మే 30 ప్రభాతవార్త:** అమెరికాలో శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధు సూధన్‌రెడ్డికి ఘన స్వాగతం లభించింది.విదేశీ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే అమెరికా వెళ్ళారు. దీంతో అక్కడ డాలస్‌నగరంలో ఈ స్వాగతం లభించింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను సకాలంలో ఆదుకోవాలి




**మక్తల్,మే30 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మక్తల్ మండల రైతులకు సకాలంలో ఎరువులు, జీలుగ విత్తనాలు రైతులకు రెండు లక్షలు రుణమాఫీ పంట పెట్టుబడి ఎకరాకు రూ.7500 చొప్పున సంవత్సరానికి రూ.15 వేలు ఇవ్వాలని తహసిల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు భగవంతు అచల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు పంచదేవ్‌పాడు రాజు, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు భాస్కర్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పరిశీలించిన అదనపు కలెక్టర్



**మక్తల్,మే30 ప్రభాతవార్త:**పాఠశాలల ప్రారంభం నాటికి అమ్మ ఆదర్శ పాఠశాలలను తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం మక్తల్ మండలంలో క్యాచ్‌వార్, వానైకుంట గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభం నాటికి నిర్మాణపు పనులు పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం వస్తున్నందున వర్షపు నీరు ఇంకుడు గుంతలలో ఇంకిపోయేలా తగుచర్యలు తీసుకోవాలన్నారు.పనులను సత్వరం పూర్తిచేసి అప్పగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**● వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**

**వనపర్తి ప్రతినిధి మే 30 ప్రభాతవార్త:** గ్రూప్-1 పరీక్షలు రాసే విద్యార్థులు జూన్ 1న మధ్యాహ్నం 2 గంటల నుండి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలో అనుమతి లేదు ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్, గడియారం , ఆభరణాలు, పరీక్ష ప్యాడ్, టూజ్ పేపర్లు, బ్యాగ్, లాగార్థం బుక్, చార్ట్ వంటి ఎలాంటి పరికరాలు పరీక్ష కేంద్రంలో అనుమతించబడదు అభ్యర్థులు బూట్లు కాకుండా చెప్పులు వేసుకొని రావాలి విద్యార్థుల సందేహాలు, సమస్యలు పరిష్కరించేందుకు జూన్ 8,9 తేదీల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జూన్ 9న జరిగే గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్షను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం ఉదయం ఐ.డి.ఒసి కాన్ఫరెన్స్ హాల్లో గ్రూప్-1 పరీక్షల నిర్వహణ సన్నద్ధతపై అధికారులతో వెబ్ ఎక్స్ మీటింగ్ నిర్వహించారు. వనపర్తి జిల్లాలో 4843 మంది అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష రాయనున్నారు. ఇందుకు 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ టివి కెమెరాలు పెట్టాలని సూచించారు. 144 సెక్షన్ అమలు, జిరాక్స్ కేంద్రాల మూసివేత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అభ్యర్థుల



ఐడిఒసి కాన్ఫరెన్స్ హాల్లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ సించిత్ గంగ్వార్

ఉదయం 10 గంటల లోపు పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అనుమతించడం జరిగిందన్నారు. ఉదయం 9:30 నుండి బయోమెట్రిక్ హాజరు నమోదు చేసుకోవాలని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు కాని విద్యార్థుల ఓ.యం.ఆర్ షీట్ పరిగణనలోకి తీసుకోబడదని తెలియజేశారు. పరీక్షా రోజున పరీక్షా కేంద్రం ఎక్కడుందో తెలియక హడావిడి పడకుండా అభ్యర్థులు ఒక రోజు ముందుగానే తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరిశీలించుకోవాలని తెలియజేశారు అబ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరిశలించుకోవాలని తెలియజేశారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాన్ని చేరుకునే విధంగా ఉదయం 8 నుండి 9:30 వరకు ఆర్టీసి బస్సులురూట్ వారిగా నడపాలని ఆదేశించారు. అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తీసుకురావడానికి అనుమతి లేదని, సెల్ ఫోన్, గడియారం, ఆభరణాలు, పరీక్ష ప్యాడ్ , టూజ్ పేపర్లు, బ్యాగ్, లాగార్థం బుక్,చార్టవంటి ఎలాంటి పరికరాలు పరీక్ష కేంద్రంలో అనుమతించ బడదని తెలియజేవారు. అభ్యర్థులు బూట్లు కాకుండా చెప్పులు వేసుకొని రావాల్సి ఉంటుందని పకడ్బందీగా చెక్ చేయడానికి పోలీస్ సిబ్బందితో పాటు ఇతర సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక రోజు ముందుగానే పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలనితాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు అన్ని పరీక్షా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రంవివరాలు లేదా విద్యార్థుల సందేహాలు, సమస్యలు పరిష్కరించేందుకు జూన్ 8,9 తేదీల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హెల్ప్‌డెస్క్ నంబర్ 08545-233525కు ఫోన్ చేసి సమాచారం తీసుకోవచ్చని తెలిపారు. పోలీస్ నోడల్ అధికారి డిఎస్పి కృష్ణ కిషోర్, రీజినల్ కోఆర్డినేటర్ కే. చంద్రశేఖర్, తహసిల్దార్ కిషన్ నాయక్ వెబ్ ఎక్స ద్వారా ఇతర జిల్లా అధికారులు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపులో పాల్గొనే ఉద్యోగులు తమ బాధ్యతలను పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్**

**వనపర్తి ప్రతినిధి మే 30 ప్రభాతవార్త :** జూన్ 4న నాగర్‌కర్నూల్ మార్కెట్ యార్డులో జరిగే పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో విధులు కేటాయించిన ఉద్యోగులు తమ బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూయం.నగేష్ తహసిల్దార్, ఉప తహసిల్దార్లను ఆదేశించారు. గురువారం ఉదయం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ, సలహాలు, సూచనలు ఇచ్చారు. అప్పగించిన బాధ్యతలు నిబద్ధతో పూర్తి చేయాలని అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చారించారు. ఆర్డీఓ పద్మావతి, తహసిల్దార్లు రమేష్‌రెడ్డి, ఆర్.పాండు నాయక్, శ్రీనివాస్ , మదన్ మోహన్, ఉపతహసిల్దార్లు ఇతర సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడుకుంట్లలో ప్రజల నీటి ఎద్దడి తీర్చిన ఎమ్మెల్యే



**వనపర్తి రూరల్,మే30 ప్రభాతవార్త:** వనపర్తి మండ లం కడుకుంట్ల గ్రామ బీసీ కాలనీలో ఎద్దడి ఉందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందిస్తూ మండల అధ్యక్షులు రవి కిరణ్ ద్వారా గ్రామ కాంగ్రెస్ కమిటి సమక్షంలో ఊర్లో రెండు బోర్లు వేయడం జరిగింది ఒకటి హైస్కూల్ వెనకాల రెండవది పోచమ్మ గుడి వెనకాల ఒక దాంట్లో రెండున్నర ఇంచులు రెండో దాంట్లో 3 ఈంచుల నీరు రావడం జరిగింది నీటి ఎద్దడి ఉందని ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోయిన వెంటనే బోర్లు వేయించిన అన్నఎమ్మెల్యేకి గ్రామప్రజలు గ్రామకాంగ్రెస్ కమిటికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమెరికాలో ఎమ్మెల్యే జియంఆర్‌కు ఘన స్వాగతం



అమెరికాలో ఎమ్మెల్యే జియంఆర్‌కు స్వాగతం పలుకుతున్న ప్రణీత్

**కొత్తకోట మే 30 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు జనంపల్లి మీషెక్ కుమారుడు జనంపల్లి ప్రణీత్ కుమార్ అమెరికాలో డల్లాస్ లో దేవరకద్ర నియోజకవర్గ శానసభ్యులు జి మధుసుదన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. దేవరకద్ర ఎమ్మెల్యే గా మొదటిసారి గెలిచి అమెరికా రావడం పట్ల సంతోషం వ్యక్తం పూలబోకేతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అక్కడినుంచి న్యూజెర్సీ కు బయలు దేరుతున్న సందర్భంగా వీడ్కోలు పలికారు.

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



ఆల వెంకటేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ

**కొత్తకోట మే30 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దేవరద్ర నియోజకవర్గ మొదటి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆల మంజుల దంపతుల పెళ్లి రోజు సందర్భంగా ఆయన స్వగృహం కొత్తకోట ఎంపీపీ గుంత మౌనిక గుంత మల్లేష్ దంపతులు కలిసి పూలబొకే అందజేసిన పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గుంత మణిదీప్, గుంత గౌతమి , గుంత సుశాంత్ , గుంతమని, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**అయిజ మే 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దేవబండ గ్రామానికి చెందిన బోయ చిన్న రాముడు 50 స అనే వ్యక్తి గుండెపోటుతో బుధవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటికి వెళ్లి భౌతికకాయాన్ని పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట జెడ్పిటిసి నరసింహారెడ్డి మేడి కొండ వెంకటేష్ జోగులాంబ గద్వాల జిల్లా మత్స్యశాఖ ఉన్న చైర్మన్ టీ గోపాల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## జూన్ 1న పార్వతమ్మ కళ్యాణ వేదిక ప్రారంభం

**గద్వాల ప్రతినిధి మే 30 ప్రభాతవార్త:** జూన్ 1న సంఘాల గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో 15వ శ్రీహనుమాన్ జన్మదిన మహోత్స వము, చెట్టు కింది పార్వతమ్మ కళ్యాణ వేదిక ప్రారంభోత్స వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిజెపి నాయకులు సంఘాల అయ్య పురెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా అనేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# సగరులను బీసీ-ఏలోకి మార్చాలి

**■ మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి**

**కల్వకుర్తి, మే 30 ప్రభాతవార్త:** నిర్మాణ రంగంపై ఆధారపడి ఆర్థికంగా చతికిలబడి జీవనం కొనసాగిస్తూ సామాజికంగా, రాజకీయంగా వెనుకబాటుకు గురైన సగరులు బీసీ-డీ లో ఉండటంతో విద్యా, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని, బీసీ-ఏ లోకి ప్రభుత్వం వెంటనే మార్చాలని జాతీయ ఓబీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణ సగర సంఘం ఆధ్వర్యంలో 128 మంది దంపతుల చేత మహారుద్ర యాగం గురువారం కల్వకుర్తి పట్టణంలో నిర్వహించారు. సగరుల గురువైన శ్రీ భగీరథ ధ్యాన మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి జాతీయ ఓబీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్, నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహావిష్కరణ చేసి మాట్లాడారు. కుల వృత్తి నిర్మాణ రంగాన్ని నమ్ముకొని సగరులు సంచార జీవనం కొనసాగిస్తున్నారని, ఇలాంటి ఆర్థిక వెనుకబాటుకు లోనైన సగరులను బీసీ-డీ నుంచి బీసీ -ఏ లోకి మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా సగరుల జీవితాలు అగమ్యగోచరంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ చైతన్యంతోనే బీసీలు తమ బ్రతుకులను మార్చుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు.



భగీరథ విగ్రహావిష్కరణలో పలువురు నేతలు

భవిష్యత్తులో సగరుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కావాల్సిన డిమాండ్ల సాధన కోసం తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికిషన్, రాష్ట్ర ముఖ్య సలహదారులు ఆర్.బి. ఆంజనేయులు, రాష్ట్ర సగర మహిళా సంఘం అధ్యక్షురాలు స్రవంతి, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి,రాష్ట్ర ఉపాధ్యక్షులు బుద్దన్న, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేందర్, నాయకులు సదానందం గౌడ్, నరేంద్ర, భీమయ్య, దుర్గయ్య తదితరులు ఉన్నారు.

# పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**■ వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**చిన్నంబావి,మే 30 ప్రభాతవార్త:** అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా ప్రభుత్వ బడుల్లో చేపట్టిన మరమ్మతు పనులు పాఠశాలల పున: ప్రారంభంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు, చిన్న మారూర్, వెల్టూరు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శంచారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్ని వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి తావివ్వ కూడదని తెలిపారు. తాగునీటి వసతి, వంటగది, మరుగుదొడ్లు సహా అన్ని పక్కాగా ఉండేలా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యాపర్ల గ్రామంలో రైతులతో మాట్లాడిన కలెక్టర్ ఎరువులు, విత్తనాలు, విత్తనాల విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కారం చేసే దిశగా చర్యలు



పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

తీసుకోవాలని వ్యవాయ అధికారులకు సూచించారు. కొప్పునూరు గ్రామంలో అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. గుడ్లు,పాలుతదితర సామాగ్రి నిల్వలను పరిశీలించారు. పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, చిన్నంబావి తహసిల్దార్ ఇక్బాల్, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, ఇంజనీరింగ్‌అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మా హక్కులకై పోరాటాలకు సిద్ధం

**చిన్నచింతకుంట,మే 30 ప్రభాతవార్త:** మా హక్కుల కోసం కార్మిక సంఘాలు ఏ పోరాటానికైనా పిలుపు ఇచ్చిన మేము సిద్ధపడి బీడీ కార్మికులు తెలిపారు. గురువారం ఉంద్యాల గ్రామంలో మోటార్ మార్క్ బీడీ ఫ్యాక్టరీలో రేటు మీటింగ్‌ను ఐఎఫ్‌టియు నేతలు ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌లో ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. సూర్యం మాట్లాడుతూ బీడీ కార్మికుల బీడీ కూలీ పెంపుదల చర్చలు నాలుగు దఫాలుగా జరిగిన ఏ మాత్రం పురోగతి సాధించలేదని ఐదో దఫా చర్చలు మే 27న జరగాల్సి ఉండగా బీడీ యజమాని సోహెల్ సెట్ అందుబాటులో లేదని అకస్మాత్తుగా చర్చలు వాయిదా వేశారు. ఇది సరైంది కాదని బీడీ కార్మికుల పట్ల యజమానుల మొండి వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. నాలుగు దఫాలుగా జరిగిన చర్చలలో గత రెండుసార్లు చర్చలలో నిజామాబాద్‌ను బేస్ చేసుకుని పది రూపాయల తేడీతో కూలీ పెంపుదల నిర్ణయించడం జరిగింది. ఇప్పుడు కూడా అదే విధంగా కూలీ పెంచాలని కోరాము. కాని యజమానులు మొండిగా వ్యవహరిస్తూ ఉన్న కూలీపై అనగా రూ. 207 రూపాయలపై 20 రూపాయలు మాత్రమే పెంచుతామని చెప్పారు. అంటే రూ. 227 దీనిలో పీఎఫ్ యజమాని వాటా 4 రూపాయలు కలిపి ఇస్తామంటే దీనికి కార్మిక సంఘాలు ఒప్పుకోలేదు. ఈ చర్చల సారాంశాన్ని కార్మికులకు వివరించగా మోటార్ మార్క్ బీడీ కార్మికులు యూనియన్స్ ఏ పోరాటానికి పిలుపునిచ్చిన మేము



మాట్లాడుతున్న ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. సూర్యం

సిద్ధముగా మీ వెంటే ఉంటామని ముక్త కంఠంతో మాటిచ్చారు. బీడీ యాజమాన్యాల మొండి వైఖరిని ప్రతి గ్రామంలోని బీడీ కార్మికులకు వివరించి పోరాటాలకు సిద్ధం చేస్తామని కార్మిక నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఐఎఫ్‌టియు జిల్లానాయకులు కోళ్లవెంకటన్న, సి. వెంకటేష్ గౌడ్,వనపర్తి జిల్లా నాయకులుసామెల్, బీడీ కార్మికులులాజర్, మైను ,బాలకిష్టన్న,లక్ష్మన్న, కోట్ల శ్రీను, సరోజ, మణెమ్మ, శేఖర్ పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలే మార్గం

**సిఐటియు ఆవిర్భావ వేడుకల్లో నేతల ప్రసంగాలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 30 ప్రభాతవార్త:** సిఐటియు 54వ ఆవిర్భావ వేడుకలు జిల్లాలో పలుచోట్ల ఘనంగా జరిగాయి. మహబూబ్‌నగర్‌లో మున్సిపల్ కార్యాలయం ముందు, సిఐటియు జిల్లా కార్యాలయంలో భూత్పూర్ మండలంలోని గ్రామాల్లో, హన్వాడ, గండీడ్, జడ్చర్ల, అడ్డాకుల తదితర మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున ఆవిర్భావ వేడుకల్లో జెండావిష్కరణ చేసి సభలు సమావేశాలు జరిగాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. 54 సంవత్సరాల కాలంలో సిఐటియు సాధించిన అనేక విజయాలు, ఉద్యమాలు, పోరాటాలు పాలకవర్గాలపై పోరాడిన ఘట్టాలు తదితర విషయాలు నాయకులు వివరించారు. రౌండ్ టేబుల్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ దేశంలో కార్మికవర్గం తరపున నికరంగా, నిజాయితీగా సిఐటియు చేసిన త్యాగాలు, పోరాటాలు అనుభవాలను వివరించారు. రాబోయే కాలంలో ఐక్య పోరాటాల ద్వారానే పాలకవర్గాల మెడలు పంచగలుగుతామని వివరించారు. కార్మికవర్గ సమస్యల పరిష్కారానికి మార్గ ఐక్య పోరాటాలేనని నొక్కి వక్కాణించారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయం ముందు పట్టణ అధ్యక్షులు చిన్నకృష్ణ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు దేశంలో సిఐటియు ఆవిర్భావం తర్వాతనే కార్మిక వర్గానికి బలం ఏర్పడిందని,



జెండా ఎగురవేస్తున్న నాయకులు

అనేక సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి అనేక ఉద్యమాలను నిర్వహించిన చరిత్ర సిఐటియుకు ఉందని , రైల్వే, బిఎస్ఎన్ఎల్, ప్రభుత్వ రంగ సంస్థల్లో బొగ్గు గనుల్లో చమురు సంస్థల్లో ట్రాన్స్‌పోర్టు రంగంలో విద్యుత్ రంగంలో బ్యాంకింగ్ రంగంలో సమ్మెలు, ప్రభుత్వ రంగాల సంరక్షణ కోసం సమ్మెలు, అనేక సమ్మెలు నిర్వహించి పాలక వర్గాలకు సవాలు విసిరిందని వివరించారు. ఇందులో ఎర్ర నరసింహులు, విశ్వనాథం, ప్రభాకర్, సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో గోనెల రాములు, సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్, పడాల వెంకటయ్య, ఎర్ర వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, టంకర కృష్ణయ్య, దమ్మాయిపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈత వనానికి నిప్పు



కాలిపోయిన ఈత చెట్లు

**వెల్దండ, మే 30 ప్రభాతవార్త:** మండలంలోని అజిలాపూర్ గ్రామంలో ఈత వనానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో పోలంలో ఉన్న ఈత చెట్లు పూర్తిగా కాలిపోయాయి. చుట్టు ప్రక్కల రైతులు పత్తి పంట వ్యర్థాలను ఈత వనంలో కాల్చడంతోనే ఈత చెట్లు కాలిపోయాయని గౌడ కులస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కల్లు వృత్తి మీద ఆధారపడే గౌడ కులస్థులకు ఈత చెట్లు కాలిపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయని, ఇలాంటి చర్యలకు పాల్పడిన నిందితు లను గుర్తించి వెంటనే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత



**పెద్దమందడి మే30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో అన్నసారం సవరన్నా అనారోగ్యం తో మృతి చెందిన విషయాన్ని గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా పెద్ద మందడి మండల సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించి మేఘన్న అభయ హస్తం ద్వారా అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయాన్ని మద్దిగట్ల కాంగ్రెస్ నాయకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందించారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



**అలంపూర్ మే 30 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లా ఉండవెల్లి మండలం 44వ జాతీయ రహదారి పుల్లూరు టోల్ ప్లాజా వద్ద 54వ సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టోల్ ప్లాజా ఎంప్లాయిస్ అండ్ యూనియన్ లీడర్స్ పాల్గొని ఘనంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు టోల్ ప్లాజా యూనియన్ అధ్యక్షుడు పీటర్,ఉపాధ్యక్షుడు వెంకట్‌రాముడు,లాజర్, సెక్రెటరీ మద్దయ్య, జాయింట్ సెక్రటరీ వెంకటేశ్, రాజశేఖర్, ట్రెజరర్ శేషన్న పాల్గొన్నారు.

## మరమ్మత్తు పనులు పాఠశాలల పున:ప్రారంభంలోపు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. యాపర్ల, కొప్పునూరు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్ని సందర్శించిన కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. గుడ్లు, పాలు తదితర సామాగ్రి నిల్వలను పరిశీలించారు. పంచాయతి రాజ్ కార్యనిర్వహక ఇంజనీర్ మల్లయ్య, పెబ్బేరు తహసీల్దార్ లక్ష్మి, చిన్నంబావి తహసిల్దార్ ఇక్బాల్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పాలమూర్ సీడ్స్ కంపెనీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**-పత్తి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి: కలెక్టర్ జి రవినాయక్**



**భూత్పూర్,మే 30,ప్రభాతవార్త:** అక్కడక్కడా నకిలీ విత్తనాలతో పత్తి రైతులు మోసపోతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జి రవినాయక్ గురువారం సాయంత్రం భూత్పూర్ పట్టణంలోని పాలమూరు సీడ్స్ కంపెనీనీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పత్తి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సీడ్స్ యజమాని సుదర్శన్‌రెడ్డికి కలెక్టర్ సూచించారు. కలెక్టర్ జి రవినాయక్ వెంట జిల్లా అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేష్,ఏడీఏ యశ్వంతరావు,మండల వ్యవసాయాధికారి మురళిధర్,జిల్లా పౌరసంబంధాల అధికారి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## నిబంధనలకు లోబడి వైద్య సేవలందించాలి

**గ్రామీణ వైద్య సేవల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రవణ్‌కుమార్**

**చిన్నచింతకుంట,మే 30 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు గ్రామీణ వైద్యులు తమ నిబంధనలకు లోబడి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎ.కె శ్రవణ్‌కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రంలో గ్రామీణ వైద్య సేవల సంఘం ఆధ్వర్యంలో విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందిస్తున్నటువంటి గ్రామీణ వైద్యుల సేవకులపై జరుగుతున్నటువంటి తనిఖీలపై గ్రామీణ వైద్యులు చేయాల్సిన విధి విధానాలు, కార్యాచరణపై ఆయన వివరించారు. వైద్యారోగ్య శాఖ అధికారి డిఎంఅండ్‌హెచ్ఓ ఆదేశాల ప్రకారం గ్రామీణ వైద్య సేవలకు వారి పరిధిని మించి చికిత్సలు చేయొద్దని, ప్రథమ చికిత్స వరకే చేసి దగ్గరలో ఉండే ప్రభుత్వ ఆసుపత్రికి గాని నిపుణులైన డాక్టర్ దగ్గరకు పంపాలని ఆయన సూచించారు. గ్రామాలలో ఎవరో ఒకరు తప్పు చేయడం వల్ల గ్రామీణ వైద్యులందరికి సమస్యలు వస్తాయని ఐకమత్యంతో ఉంటే మన సమస్యలు తొందరగా పరిష్కారం అవుతాయని తెలిపారు. కార్యక్రమానికి శాన్వి ఆసుపత్రి డా.వాసు చైతన్య పాల్గొని సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాహేర్‌పాషా, జిల్లా కోశాధికారి సత్యనారాయణ, సిసి కుంట మండల అధ్యక్షులు ఉస్మాన్, ఉపాధ్యక్షులు బాలచంద్రయ్య,కార్యదర్శి బ్రహ్మయ్య,తిరుపతయ్య, నాగేశ్వర్, భానుమూర్తి,రాము,కార్యవర్గ సభ్యులు,గ్రామీణ వైద్య సేవకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రవణ్‌కుమార్

## 'నకిలీ' పై ఉక్కుపాదం..



విత్తన దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న డీఏవో

మొదటి పేజీ తరువాయి భాగం..

సమాచారం మేరకు దాడులు చేశారు. 3క్వింటాళ్ల20కేజీల విత్తనాలు పట్టుబడ డంతో నిందుతులను పోలీస్ స్టేషన్‌కు తరలించి మీడియా ముందు ప్రవేశపెట్టారు. పట్టుబడ్డ విత్తనాల విలువ సుమారు రూ.మూడున్నర లక్షల వరకు ఉంటుందని తెలిపారు.

**రైతులకు సూచనలు..**

నకిలీ విత్తనాల ఆనవాళ్లు కూడా లేకుండా చేసేందుకు వ్యవసాయశాఖ,పోలీస్ శాఖ సంయుక్తంగా నిరంతరంగా కృషి చేస్తున్నది. నిత్యం తనిఖీలు నిర్వహిస్తుం డడంతో నకిలీ విత్తనాలు అమ్మే వాళ్లను హడలెత్తిస్తున్నారు. ఫిబ్రవరి,మార్చి నెలలోనే విత్తనాలు తయారు చేస్తారు. ఈ క్రమంలో ఇప్పటికే తనిఖీలు ప్రారం భించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 309 మంది విత్తన డీలర్లు (షాపులు), భూత్పూర్‌లో 5 పత్తి ప్రాసెసింగ్ యూనిట్లు, 3 కో -మార్కెటింగ్ యూనిట్లు ఉన్నాయి. కో మార్కెటింగ్ యూనిట్లలో మార్కెటింగ్ చేసుకుంటారు.

-సీఐ,ఎస్సై, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా చర్యలు తీసుకుం టున్నారు.
- జిల్లాల చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు.
- రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.
- ప్యాకింగ్ చేయని, లూస్ విత్తనాలను రైతు కొనొద్దని సూచించారు.
- డీలర్ల వద్ద కొన్న ప్రతి విత్తనాలకు బిల్లు తీసుకోవాలని, లైసెన్స్ ఉన్న డీలర్ వద్దే ఎమ్మార్పీ ధరలకే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.
- గ్రామ స్థాయిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.
- ఏవోలను టీంలుగా చేసి వందశాతం తనిఖీలు చేశారు.

డీలర్లకు ఉండాల్సిన పత్రాలు..
- విత్తన ప్రాసిసెంగ్ యూనిట్ల నిర్వాహకులు తప్పనిసరిగా పలు రికార్డులను, పత్రాలను కలిగి ఉండాలి.
- స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ రిజిస్టర్, ప్యాకింగ్ లేబుల్స్,బల్క్ స్టాక్ రిజిస్టర్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, డెలివరీ చలాన్స్, ప్రాసెసింగ్ రిజిస్టర్ ఇలా ఎనిమిది రకాల రికార్డులను తప్పనిసరిగా కలిగి ఉండాలి.
- 21కాలమ్స్ రిజిస్టర్‌ను తప్పనిసరిగా మెయింటెన్ చేయాలి.
- డీలర్లు లైసెన్స్ తప్పనిసరిగి కలిగిఉండాలి, గడువు ముగిసిన యెడగా రెన్యువల్ చేయించుకోవాలి.
- ప్రతి రైతుకూ కొనుగోలుపై రశీదు ఇవ్వాలి. స్టాక్ పొజిషన్ పట్టిక తయారు చేసి ఉంచాలి.రోజేవారి సమాచారం అప్‌డేట్ చేయాలి.

## ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పకడ్బందిగా ఉండాలి

### -నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్లు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 30 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో వచ్చే నెల 4న నిర్వహించనున్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అలంపూర్, గద్వాల, వనపర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి 7 అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు కేంద్రాలను రిటర్నింగ్ అధికారి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌లు పరిశీలించారు. గురువారం సాయంత్రం స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతపై పోలీస్ అధికారులతో చర్చించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర నిఘా కొనసాగించాలన్నారు. ఇతరులు లోపలికి రాకుండా తనిఖీలు చేయాలని సూచించారు. నియోజకవర్గాల వారిగా కౌంటింగ్ నిర్వహించేందుకు నియోజక వర్గాల వారిగా నియోజకవర్గానికి 14 టేబుల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందిగా నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల అదనపు కలెక్టర్లు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించండి : జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 30 ప్రభాతవార్త:** అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌ని పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా చేయాలని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఒక సారి వాడి పడేసే ప్లాస్టిక్ కవర్ల వల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లోని జంతువులకు హాని జరుగుతుందని, అటవీ ప్రాంతం మొత్తం ప్లాస్టిక్ రహితంగా మార్చాలని కోరారు. నాగర్‌కర్నూల్ నుంచి శ్రీశైలం రహదారి నల్లమల్ల అటవీ గుండ ఉన్నందున ప్రయాణికులు ప్లాస్టిక్ వస్తువులను వాడవద్దని, ప్రత్యామ్నాయం వైపు ఆలోచించాలన్నారు. ప్లాస్టిక్ వాటర్ బాటిల్ స్థానంలో ప్లాస్టికేతర వస్తువులను, స్టీల్ వాటర్ బాటిల్స్ కానీ సీసాతో కూడిన వాటర్ బాటిల్స్ కానీ వాడాలని, క్యారీ బ్యాగులను కానీ వాడాలని సూచించారు. అధికారులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రయాణీకులు ప్లాస్టిక్ కవర్లు తీసుకపోకుండా జాగ్రత్త వహించాలన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని గ్రామాల తరలింపు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, అటవీ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎండోమెంట్ అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలకులోబడి వైద్య సేవలందించాలి

**చిన్నచింతకుంట,మే 30 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు గ్రామీణ వైద్యులు తమ నిబంధనలకు లోబడి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్య క్షులు ఎ.కె శ్రవణ్‌కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రంలో గ్రామీణ వైద్య సేవల సంఘం ఆధ్వర్యంలో విజ్ఞాన సదస్సు కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిథగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందిస్తున్నటువంటి గ్రామీణ వైద్యుల సేవకులపై జరుగుతున్నటువంటి తనిఖీలపై గ్రామీణ వైద్యులు చేయా ల్సిన విధి విధానాలు, కార్యాచరణపై ఆయన వివరించారు. వైద్యారోగ్య శాఖ అధికారి డిఎంఅండ్‌హెచ్‌ఓ ఆదేశాల ప్రకారం గ్రామీణ వైద్య సేవల కు వారి పరిధిని మించి చికిత్సలు చేయొద్దని, ప్రథమ చికిత్స వరకే చేసి దగ్గరలో ఉండే ప్రభుత్వ ఆసుపత్రికి గాని నిపుణులైన డాక్టర్ దగ్గ రకు పంపాలని ఆయన సూచించారు. గ్రామాలలో ఎవరో ఒకరు తప్పు చేయడం వల్ల గ్రామీణ వైద్యులందరికి సమస్యలు వస్తాయని ఐకమత్యం తో ఉంటే మన సమస్యలు తొందరగా పరిష్కారం అవుతాయని తెలి పారు. కార్యక్రమానికి శాన్వి ఆసుపత్రి డా.వాసు చైతన్య పాల్గొని సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాహేర్‌పాషా, జిల్లా కోశాధికారి సత్యనారాయణ, సిసి కుంట మండల అధ్యక్షులు ఉస్మాన్, ఉపాధ్యక్షులు బాలచంద్రయ్య,కార్యదర్శి బ్రహ్మయ్య,తిరుపతయ్య, నాగేశ్వర్, భాను మూర్తి,రాము,కార్యవర్గ సభ్యులు,గ్రామీణ వైద్య సేవకులు పాల్గొన్నారు.

# కిలో బెల్లం @ రూ.1250..!

- లీటర్ పెట్రోల్ ధర రూ.125..!
- ఒకే ఎంబి నంబర్‌పై రెండు బిల్లులు...
- జీపీలో ఇంటర్నెట్ కోసం రూ.లక్ష..
- అడ్డాకుల గ్రామపంచాయతీలో అవినీతి @2.0


**అడ్డాకుల,మే30 ప్రభాతవార్త:** అడ్డాకుల గ్రామ పంచాయతీ అవినీతి పరాకష్టకు చేరిందని చెప్పవచ్చు. అవినీతి చిట్టాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. అడ్డాకుల గ్రామ పంచాయతీలో రూ.రెండు కోట్ల అవినీతి జరిగిందని కొందరు, కాదు రూ.3కోట్ల అవినీతి జరిగిందని మరికొందరు వాట్సాప్ గ్రూపుల్లో జరిగిన చర్చతో ఉమ్మడి జిల్లాలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా అడ్డాకుల పేరు మార్మోగుతున్నది. 2021-22 సంవత్సరంలో గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు రూ.కోటి 57 లక్షల వెయ్యి 61, దీనికి ఖర్చు చేసిన మొత్తం రూ.1కోటి 60 లక్షల 27వేల 241, 2022-23 సంవత్సరంలో గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు రూ.1కోటి 22 లక్షల 15 వేల 219, దీనికి ఖర్చు చేసిన మొత్తం 1 కోటి 6 లక్షల 125 వేల 584గా లెక్కలు చూపించారు. 4 సంవత్సరాలలో గ్రామ పంచాయతీకి వచ్చిన మొత్తం నిధులు రూ.5 కోట్ల 97 లక్షల 5వేల859 కాగా దీనికి ఖర్చు చేసిన మొత్తం రూ.2కోట్ల 90 లక్షల 80 వేల 114 గా లెక్కలు చూపించారు. రూ.3 కోట్ల 6 లక్షల 25వేల 745 లెక్కలు లేవని సమాచార హక్కు ప్రచార వేదిక కన్వీనర్ కోయిని వెంకన్న గత సంవత్సరం వాట్సాప్ గ్రూపులలో పెట్టి హల్‌చల్ చేశారు. సమాచారం తప్పని నిరూపిస్తే జైలుకు వెళ్లడానికి సిద్ధమని సవాల్ చేశారు. అప్పట్లో అడ్డాకుల గ్రామంలోని ప్రజలు ఎవరు నమ్మలేదు. గత నెల రోజుల కిందట అడ్డాకుల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామ పంచాయతీకి చెందిన పూర్తి సమాచారాన్ని తీసుకుని రెండు కోట్లపైన అవినీతి జరిగిందని కొంత సమాచారాన్ని మాత్రమే వాట్సాప్ గ్రూపులలో పెట్టారు. అయితే అడ్డాకుల అడ్డాకుల గ్రామ పంచాయతీలో ఎన్నికోట్ల అవినీతి జరిగిందో పూర్తి సమాచారం అందలేదు. 01.01.2019 నుండి 01.01.2022 వరకు పారిశుధ్యం కోసం ఖర్చు చేసిన నిధులు రూ.1 కోటి 39 లక్షల 59 వేల 275గా చూపించారు.దీంట్లో అవినీతి జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**పల్లెప్రగతిలోనూ...:** పల్లె ప్రగతి కార్యక్రమాలలో గ్రామంలోని పాడుబడిన గుంతలు, బావులు పూడ్చడంతో పాటు సొంత పాట్లలో మొలిచిన కంపచెట్లు తొలగించడానికి గ్రామ పంచాయతీ నుండి నిధులు ఖర్చు చేసినట్లు లెక్కలు చూపించారు. అయితే చాలా మంది లబ్ధిదారులతో డబ్బులు తీసుకుని పాడుబడిన బావులు, గుంతలు పూడ్చడంతో పాటు సొంత ప్లాట్లలో కంప చెట్లుతొలగించారని ప్రజలువిమర్శిస్తున్నారు. గ్రామ పంచాయతీ మెయింటెనెన్స్ కింద లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు రికార్డులలో నమోదు చేశారు. కిలోబెల్లం రూ.1300, లీటర్ పెట్రోల్ రూ.125 ఖర్చు చేసినట్లు లెక్కలు చూపించారు. నిజానికి 13 వందల రూపాయలకు కిలో బెల్లం, 125 రూపాయలకు లీటర్ పెట్రోల్‌ఎక్కడైనా ఉందా.. అంటూ ప్రజలు ఆశ్చర్య పోతున్నారు.

**కాగితాల మీదే అభివృద్ధి :** అడ్డాకుల పంచాయతీలో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు కలిసి చేసిన చూయించిన లెక్కలు చూస్తేనే చెప్పవచ్చు అవినీతి ఏ స్థాయిలో జరిగిందని చెప్పడానికి..యూత్ క్లబ్, జిమ్ము మెటీరియల్, చిన్నపిల్లల పార్కు కొరకు రూ.6 లక్షల 60, గ్రామ పంచాయితీలో ఇంటర్నెట్ సౌకర్యం కొరకు లక్ష రూపాయలు ఖర్చు చేసినట్లు లెక్కలు చూయించారు. నిజానికి అడ్డాకుల గ్రామంలో యూత్‌క్లబ్, జిమ్ మెటీరియల్, చిన్నపిల్లల పార్కు ఎక్కడ కనిపించదు. ఒకేనంబర్, ఎంబిపై వాటర్ ట్యాంక్ రిపేరు కొరకు రూ.1 లక్ష 72 వేలు, 1 లక్ష 57 వేలు డ్రా చేశారు. అడ్డాకుల బస్టాండ్ ఆవరణలో దాలు తమ సొంత డబ్బులతో సిమెంట్ బెంచీలు వేశారు. వాటిని గ్రామ పంచాయతీ నుంచి వేసినట్లు రెండు లక్షల రూపాయలు డ్రా చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. స్మశాన వాటిక దగ్గర 3 లక్షల రూపాయలతో సోలార్ పవర్ ప్లేట్‌లు ఏర్పాటు చేసినట్లు రికార్డులలో నమోదు చేశారని, అక్కడ చూస్తే ఎలాంటి సోలార్ ప్లాంట్లు లేవని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికీ అడ్డాకుల గ్రామ పంచాయతీలో ఎన్ని కోట్ల రూపాయల అవినీతి జరిగిందో అధికారులు ఎంక్వయిరీ చేస్తే తప్ప అసలు విషయాలు బయటికి వస్తాయని, దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



గ్రామ పంచాయతీ కార్యాలయం



అవినీతి జరిగినట్లు చూయిస్తున్న పత్రాలు

# విత్తనాల కొరత లేదు

- నకిలీ విత్తనాల ముఠాను అరికడతాం..
- వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో టీమ్‌లు ఏర్పాటు
- మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్
- వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహణ

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 30 ప్రభాతవార్త:** రైతులు విత్తనాల గురించి ఎటువంటి ఆందోళన చెందవద్దని, జిల్లాలో సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుంచి రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావుతో కలిసి విత్తనాల లభ్యత, నకిలీ విత్తనాలు అరికట్టుటపై పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించి అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లాలో 22 ఆగ్రో రైతు సేవా కేంద్రాలు, 13 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు తగినన్ని అందుబాటులో ఉన్నాయని తెలిపారు. లైసెన్స్ ఔట్‌లెట్‌ల ద్వారా పత్తి విత్తనాలు ప్యాకెట్‌లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతులు బిటి కాటన్ ప్యాకెట్ ఏ కంపెనీ బ్రాండ్ తీసుకున్నా దిగుబడి ఒకే విధంగా ఉంటుందని, రైతుల సాగు యాజమాన్య పద్ధతులు ఆధారంగా దిగుబడి ఉంటుందని అన్నారు. నకలీ విత్తనాలు అరికట్టేందుకు పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో మండల, జిల్లా స్థాయిలో టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విత్తన ఔట్ లెట్‌లలో టీమ్‌లు తనిఖీలు నిర్వహిస్తాయని అన్నారు. ఎటువంటి సమాచారం వచ్చినా టీమ్‌లు వెంటనే స్పందించి నకిలీ విత్తనాలు విక్రయం చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. అధికారులు నకిలీ విత్తనాల నియంత్రణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ రాములు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి పద్మ, ఆర్డీఓ నవీన్ తదితరులు అన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

**భూత్పూర్ ట్యాగ్ విత్తన విక్రయ దుకాణం తనిఖీ :** భూత్పూర్ ట్యాగ్ విత్తన విక్రయ దుకాణంను జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ గురువారం తనిఖీ చేశారు. బిల్స్,స్టాక్ రిజిస్టర్, రైతుల రిజిస్టర్‌ను కలెక్టర్ పరిశీలించారు. విత్తనాల స్టాక్, రకాల గురించి తెలుసుకున్నారు. సుదివ్య విత్తనాల ప్రాసెసింగ్ యూనిట్ పరిశీలించి సీడ్ ప్రాసెసింగ్, ప్యాకింగ్ గురించి తెలుసుకున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ ఏడి యశ్వంత్‌రావు, వ్యవసాయ శాఖ అధికారి మురళీధర్, ప్రాసెసింగ్ యూనిట్ ఎండి సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూత్పూర్‌లో పాలమూర్ సీడ్స్ కంపెనీని ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న కలెక్టర్

## తెలంగాణ రాష్ట్ర అవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### -జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కే.సీతారామారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 30 ప్రభాతవార్త:** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కే.సీతారామారావు ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లోని వీసీ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సన్నద్ధతపై అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. వేడుకల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వారికి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెలంగాణ అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకలను నాగర్‌కర్నూల్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జూన్ 2న ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ నిర్వహిస్తున్నామని, ఇట్టి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్నిరకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు.జాతీయపతాకావిష్కరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నిర్వహిస్తారని,అమరవీరుల స్థూపానికి నివాళుల ర్పించి పతాకావిష్కరణ అనంతరంకలెక్టర్ సందేశంతో కార్యక్రమం ముగుస్తుందన్నారు.కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు కార్యాలయాల సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతంఉదయం 9గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేయాలని,మండల కార్యాలయాల్లో, గ్రామపంచా యతీల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో కలెక్టరేట్ ఏఓచంద్రశేఖర్, సీసెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్‌అలీ,అన్నిశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్

## బీడీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలి

**అమరచింత మే 30 ప్రభాతవార్త :** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బీడీ ఫ్యాక్టరీ యజమానులు బీడీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి, సూర్యం డిమాండ్ చేశారు.గురువారం అమరచింత మండల కేంద్రంలోని అమృత బీడీ ఫ్యాక్టరీ ముందు కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ , బీడీకూలి వేతన పెంపు గడువు ముగించి రెండు నెలలు గడుస్తున్నా చర్యలు పేరిట బీడీ యజమానులు కాలం వేలదీస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న బీడీ కార్మికులకు బీడీ యజమానులు కూలి రేట్లు పెంచిన పాలమూరులోని బీడీ యజమానులు మాత్రం బీడీ కార్మికుల పట్ల ఏం మాత్రం చిత్తశుద్ధి లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బీడీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ యజమాని వాట కట్టాలని చట్టం ఉన్న బీడీ యజమానులను కోరారు . బీడీ కార్మికుల హక్కుల సాధన కోసం బీడీ ఫ్యాక్టరీ యజమానులకు వ్యతిరేకంగా బీడీ కార్మికులు ఐక్యంగా బీడీ కూలి రేట్ల పెంపుకై ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన కార్మికులను కోరారు. ఈ కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో సామేలు, సిరాజు, వెంకట్, రెడ్డి, అలివేలమ్మ, నీలమ్మ, రామకృష్ణ, రాజమౌళి, అనసుయమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డు శ్రీధర్‌రెడ్డి హత్య కేసులో పురోగతి ఎక్కడ?

- హత్యలో ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- దోషులను కఠినంగా శిక్షించాలి : జడ్పీటిసి వెంకటరమణమ్మ



మాట్లాడుతున్న జడ్పీటిసి వెంకటరమణమ్మ

**చిన్నంబావి, మే 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామంలో జరిగిన బొడ్డు శ్రీధర్‌రెడ్డి హత్యా విషయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కేసును చేపట్టి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని చిన్నంబావి మండల జడ్పీటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ, ఎంపిపి సోమేశ్వరమ్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ కార్యకర్తలపై రోజు రోజుకు దాడులు పెరుగుతున్నాయని ఇది ముమ్మాటికి కక్ష సాధింపు చర్య అని కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ కార్యకర్తలపై ఇలాగే దాడులు కొనసాగితే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని వారన్నారు. లక్ష్మీపల్లి గ్రామంలో హత్యకు గురైన బొడ్డు శ్రీధర్‌రెడ్డి హత్య విషయంలో ప్రభుత్వం, క్యాబినెట్ మంత్రి జూపల్లి, పోలీస్ అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ వారం రోజులు గడిచిన నేటికి కేసు విషయంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని వారన్నారు. అనుమానితుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసిన నేటికీ వారిని విచారించకుండా, వారిని అరెస్టు కూడా చేయకుండా పోలీసు అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని వారన్నారు. శ్రీధర్‌రెడ్డి హత్యకు సంబంధం లేని విషయాలను అంటగడుతూ మంత్రి జూపల్లి తన పేదరికాన్ని కోల్పోతున్నాని జూపల్లికి చిత్తశుద్ధి ఉంటే, జ్యుడిషియల్ ఎంక్వైరీ, లేదా సిబిఐ ఎంక్వయిరీ వెంటనే చేయించి దోషులను శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శ్రీధర్‌రెడ్డి, రామస్వామి, మద్దిలేటి, జయగౌడ్, సువర్ణ, కురుమయ్య, లక్ష్మీ వెంకట్‌రెడ్డి, నంది కౌసల్య రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు చిన్నారెడ్డి, తగరం నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్, పరుమల ప్రకాష్, మధు, ఎంపిటిసి లక్ష్మీ కురుమయ్య, శివారెడ్డి, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

## జూన్ 6లోగా పనులు పూర్తి చేయాలి

### అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై సమీక్షలో కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 30 ప్రభాతవార్త :** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాశాలల్లో చేపట్టిన రిపేర్ పనులు, మౌలిక వసతుల కల్పన పనులు జూన్ 6లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎంఎన్ఓలు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతులు, రిపేర్ పనులు, యూనిఫాం ఒక జత పంపణీపై మండలాల వారిగా పనులు సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు చేపట్టిన పనులు, యూనిఫాం ఒక జత పంపిణీ జూన్ 6లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఈఓ రవిందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్, హాజరైన అధికారులు